# డిప్యూటీ కలెక్టర్లుగా పలువురికి పదోన్నతి

## ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

విశాఖపట్నం, నవంబర్ 23, ప్రభాతవార్త

తహల్దార్లగా విధులు నిర్వహిస్తున్న పలువురి అధికారులకు డిప్యూటీ కలెక్లర్లగా పదోన్నతి కల్పిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న పలువురి తహశీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లగా పదోన్నతి లభించింది. విశాఖ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఎంఎ మనోరంజని, టిసిహెచ్ పడాల్, వెంకట సత్య సాయి రామమోహన్‌రావు జిల్లెల్లా, విఎస్ లోకేశ్వరరావు మారోటు, బాబ్జి కుంచేయ్, ఎస్ రాణి అమ్మాజీ, కె.రమామణి, కె.కళావతి, కెజి వేణి, బిఎస్ ప్రకాశరావు, ఎస్‌వి అంబేద్కర్, పి.భాగ్యవతి, పివిఎల్ఎన్ గంగాధరరావులను డిప్యూటీ కలెక్లర్లగా ప్రభుత్వం పదోన్నతి కల్పించింది.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు 2,43,903 ఓటర్లు నమోదు

## డ్రాఫ్ట్ ప్రకటించిన ముఖ్య ఎన్నికల అధికారి

ప్రభాతవార్త, విశాఖపట్నం

త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి బుధవారం చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ ఓటర్ లిస్టు డ్రాఫ్ట్‌ను విడుదల చేశారు. ఉమ్మడి విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల పరిధిలో ఇప్పటి వరకూ రెండు లక్షల, 43వేల, 903 మంది పట్టభద్రులు నమోదు చేసుకున్నారని వీటిపై ఏమైనా అభ్యంతరాలుంటే డిసెంబరు 9లోగా ఫారమ్ 18, లేదా 7, 8 ఫారాల ద్వారా తెలియజేయాలని చీఫ్ఎలక్షన్ ఆఫీసర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మూడేళ్ళ క్రితం ప్రారంభించిన డ్రామాను..

# రక్తి కట్టించలేకపోతున్నారు 'చంద్రయ్యా!'

**లేని కంపెనీలను తరిమేశారంటూ ప్రచారం**

**వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే మొదలైన అబద్ధాల నాటకం**

**సోషల్ మీడియా వేదికగా ఎంపీ విజయసాయిరెడ్డి వెల్లడి**

విశాఖపట్నం, నవంబర్ 23, ప్రభాతవార్త




వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 2019లో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపే రాజకీయ ప్రత్యర్థుల అబద్ధాల నాటకం మొదలైందని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ విజయ సాయి రెడ్డి అన్నారు. సోషల్ మీడియా వేదికగా ఆయన బుధవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. టీడీపీ రాని కంపెనీలను, లేని వ్యాపార సంస్థలను ఇక రాకుండా ఏపీ ప్రభుత్వం తరిమేసిందనే ప్రచారం మొదలెట్టిందని దుయ్యబట్టారు. వాస్తవానికి అఖిలాంధ్ర ప్రజానీకం అధికారం నుంచి శాశ్వతంగా తరిమేసింది చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీని అని చెప్పారు. ఈ చేదు నిజాన్ని దిగమింగులేక బాబూ అండ్ కంపెనీ, ఆయన పక్క వాయిద్య మీడియా కంపెనీలు జగన్మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక కంపెనీలు ఏపీ నుంచి పోతున్నాయనే అత్యంత నీచమైన ప్రచారం మొదలెట్టాయని మండిపడ్డారు. చంద్రబాబు చివరి హయాంలో 2014-19 మధ్య చేసుకున్న ఉత్తుత్తి వ్యాపార ఒప్పందాలు ఆయన పాలనలోనే వాస్తవ రూపం దాల్చలేదని తెలియజేశారు. కాని, వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిందనే ఏడుపుతో 'భారీ పెట్టుబడులతో రావాల్సి వున్న' కంపెనీలు కనుమరుతయ్యా యంటూ తెలుగుదేశం అనుకూల మీడియా దర్శకత్వంలో టీడీపీ అగ్రనేతలు, చోటామోటా నాయకులు వీధుల్లో అల్లరి మిగతా11లో

# సీఎం జగన్‌కు ఘన స్వాగతం







విశాఖపట్నం, నవంబర్ 23, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట పర్యటనలో భాగంగా బుధవారం ఉదయం ఆయన ప్రత్యేక విమానంలో విజయవాడ నుంచి విశాఖ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఉదయం 9.45 గంటలకు ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సీఎం జగన్మోహన్‌రెడ్డికి మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, ఎంపీలు ఎంవీవీ సత్యనారాయణ, సత్యవతి, మాధవి, మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున, ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వీఎంఆర్‌డిఎ ఛైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, సీపీ శ్రీకాంత్, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు, జేసీ విశ్వనాథన్, డీసీపీ సుమిత్ గరుడ్, ఆర్డీఓ హుస్సేన్ సాహెబ్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి, ఘన స్వాగతం పలికారు. అనంతరం సీఎం మిగతా11లో

**శ్రీకనక మహాలక్ష్మీ అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు**

# నేటి నుంచి ప్రారంభం

**ఉదయం 10.15 గంటలకు తొలి పూజా కార్యక్రమం**

**పకడ్బందీగా ఏర్పాట్లు**



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

ఉత్తరాంధ్ర జిల్లాల కల్పవల్లిగా పేరొందిన శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి మార్గశిర మాసోత్సవాలకు ఆలయం ముస్తాబైంది. గురువారం నుంచి ప్రారంభంకానున్న మార్గశిర మాసోత్సవాలకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. వచ్చే నెల 23వ తేదీ వరకూ జరగనున్న మార్గశిర మాసోత్సవాల్లో భాగంగా తొలి గురువారం(నేడు)నకు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. గురువారం ఉదయం 10.15 గంటలకు అమ్మవారి ఆలయంలో తొలిపూజా కార్యక్రమంతో మార్గమాసోత్సవాలు ప్రారంభంకానున్నాయి. ఈ తొలి పూజా కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, పాలకవర్గం ఛైర్మన్ కొల్లి సింహాచలం, ట్రస్టుబోర్డు సభ్యులు, ఈఓ శిరీషా తదితరులు పాల్గొననున్నారు. బుధవారం అర్ధరాత్రి(తెల్లవారితే గురువారం) తొలి పూజా కార్యక్రమం జరగాల్సి వుంది. అయితే.. మార్గశిర మాస పాడ్యమి సూర్యోదయానన్తరం ప్రారంభమవుతున్న కారణంగా మహోత్సవముల సంకల్పం గురువారం ఉదయం 10.15 గంటలకు ప్రారంభం కానున్నట్టు అధికారులు వివరించారు. తొలి గురువారం కావడంతో... అత్యధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొనే అవకాశముంది. ఈ నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. మంచినీరు తదితర వాటిని ఆలయ యంత్రాంగం ఏర్పాటు చేసింది. పోలీసు యంత్రాంగం ప్రత్యేక బందోబస్తు చర్యలు చేపట్టింది. మార్గశిర మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఇప్పటికే రెండు పర్యాయాలు జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్ ఆధ్వర్యంలో అన్ని శాఖాధికారులతో సమీక్ష కార్యక్రమాలు జరిగాయి. మంగళవారం జేసీతో పాటు పోలీసు ఉన్నతాధికారులు, దేవస్థానం అధికారులు, పాలకమండలి సభ్యులు కూడా ఆలయంలో ఏర్పాట్లు చేసిన.. వివిధ ఏర్పాట్లను పరిశీలించారు.

# నేవీ డే వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున

ప్రభాతవార్త, విశాఖపట్నం



డిసెంబర్ 4న నిర్వహించనున్న నేవీ డే వేడుకలకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలీసు కమిషనర్ సిహెచ్. శ్రీకాంత్, నావికాదళ అధికారులతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 4న నిర్వహించే నౌకాదళ దినోత్సవానికి ముఖ్యఅతిథులు వస్తున్నారని ఎటువంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. నేవీ డే జరిగే ఆర్కేబీచ్, పట్టణంలోని ఇతర ముఖ్య ప్రాంతాలల్లో సుందరీకరణ పనులు వెంటనే చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్‌కు సూచించారు. డయాస్, సిటింగ్, పార్కింగ్, బారికేటింగ్, సౌండ్, ఎల్ ఈ డీ స్క్రీన్స్ ఏర్పాటు తదితర ఏర్పాట్లపై చర్చించారు. ముఖ్యఅతిథులు వస్తున్ననేపథ్యంలో వారికి కాన్వాయ్, బందోబస్తు, ట్రాఫిక్ కంట్రోల్, పాసులు తదితర అంశాలపై పోలీసు కమిషనర్‌కు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా నేవీ డే రోజులన అధిక సంఖ్యలో ప్రజలు హాజరు కానున్నందున ఎటువంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. జీవీఎంసీ ప్రజలకు మంచినీటి సదుపాయం, బయో టాయిలెట్స్ కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా విద్యుత్ దీపాలు అన్ని సక్రమంగా పనిచేయాలని, నేవీ డే రోజున విద్యుత్ సమస్యలు లేకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఈపీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. నిబంధనల ప్రకారం అంబులెన్స్, వైద్యాధికారులను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారులను ఆదేశించారు. సమావేశంలో నేవీ ఆఫీసర్లు సాకిత్ ఖన్నా, విఎస్‌సి రావు, దివాకర్, జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాధన్, డిప్యూటీ పోలీసు కమిషనర్ సుమిత్ సునీల్ గరుడ్, డిఆర్వో శ్రీనివాసమూర్తి, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సింగపూర్‌లో ఎన్నారైలతో సమావేశమైన మంత్రి అమర్నాథ్

## -వైసీపీకి అండగా ఉండాలని అభ్యర్థన

అల్లిపురం, నవంబర్ 23, ప్రభాతవార్త



సింగపూర్ లో 12వ సౌత్ ఏసియా ఇన్వెస్ట్మెంట్ ఫోరం సదస్సుకి రాష్ట్ర భారీ పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాధ్ హాజరయ్యారు. ఏపీఎన్ఆర్డిఎస్ కోఆర్డినేటర్ పిల్లి సంతోష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ మద్దతు దారులైన ఎన్ఆర్ఐ లతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి అమర్నాధ్ మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఎన్నారైలు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న ఎన్నికలలో కూడా అదే మద్దతును కొనసాగించాలని కోరారు. అంతకుముందు ఏపీఎన్ఆర్డిఎస్ కోఆర్డినేటర్ పిల్లి సంతోష్‌కుమార్‌రెడ్డి మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఈసందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా వైఎస్సార్సీపీ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీలో వివిధ వర్గాలకు మేలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి దార్శనికత గురించి కూడా ఆయన వివరించారు. వైఎస్సార్సీపీ సింగపూర్ ఎన్నారైలకు కృతజ్ఞతలతో విందు తర్వాత కార్యక్రమం ముగిసింది.

# ఇన్ఫోసిస్ కోసం చకచకా...

# విశాఖలో పూర్తి స్థాయి కార్యకలాపాలు

విశాఖపట్నం, నవంబర్ 23 ప్రభాతవార్త

దిగ్గజ ఐటి సంస్థ ఇన్ఫోసిస్ విశాఖలో పూర్తి స్థాయి కార్యకలాపాలు చేపట్టడానికి అవసరమైన చర్యలను జిల్లా యంత్రాంగం చకచకా తీసుకుంటోంది. ఇప్పటికే విశాఖ రుషికొండ ఐటి సెజ్‌లో అక్టోబర్ ఒకటిన ఇన్ఫోసిస్ శాటిలైట్ కార్యాలయాన్ని తెరిచింది. త్వరలోనే ఈ ఐటి సెజ్ నుంచి ఉద్యోగులు విధులు నిర్వహించడానికి ఇన్ఫోసిస్ సన్నద్ధమవుతోంది. రోడ్డుకు మరమ్మత్తులు, వీధి లైట్లు, మరో వైపు భీమిలీ వెళ్లే బీచ్ రోడ్డు నుంచి ఐటి సెజ్‌కు వెళ్లే రోడ్డు మరింత మెరుగు పరచడంతో పాటు మరమ్మతులు చేపట్టేందుకు జీవీఎంసీ అధికారులు సన్నద్ధమవుతున్నారు. అలాగే రాత్రి వేళల్లో రాకపోకలు సాగించే వారు ఇబ్బందులు పడకుండా ఈ రోడ్డుకు ఇరువైపులా పూర్తిస్థాయిలో వీధి లైట్లను ఏర్పాటు చేయనున్నారు.

### భద్రతకు పెద్దపీట

ఐటీ సెజ్‌కు వెళ్లే దారిలో భద్రత (సెక్యూరిటీ)పై కూడా దృష్టి సారిస్తున్నారు. ఆ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలను, ఆకతాయిలు, తాగుబోతులు, అల్లరిమూకల ఆగడాలను కట్టడి చేయడానికి పోలీసులు చర్యలు తీసుకోనున్నారు. ఇందుకోసం పోలీసులతో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని నిర్ణయించారు. దీంతో ఇన్ఫోసిస్‌తోపాటు ఐటి సెజ్‌లో విధులు నిర్వహించడానికి వెళ్లి వచ్చే ఉద్యోగినులు ఎలాంటి భయాందోళనలకు ఆస్కారం లేకుండా చూస్తారు. త్వరలో విశాఖ క్యాంపస్ నుంచి కార్యకలాపాలు ప్రారంభించేందుకు పరిశ్రమల శాఖ నుంచి అన్ని ఏర్పాట్లు వేగవంతం చేస్తున్నామని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎ.రామలింగేశ్వరరాజు చెప్పారు. ఇందుకోసం సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తున్నామని తెలిపారు.

# అంగరంగ వైభవంగా అనంత పద్మనాభ స్వామి దీపోత్సవం



12లో





# కోట్లు విలువచేసే ఇరిగేషన్ స్థలం ఆక్రమణ!

## తహశీల్దార్‌కు ఇరిగేషన్‌శాఖ అధికారుల ఫిర్యాదు





పాయకరావుపేట, నవంబర్ 23 ప్రభాతవార్త

ఆక్రమణదారులపై కఠినంగా వ్యవహరించాల్సిన అధికారులే చూసీచూడనట్లుగా వ్యవహరించడంతోపాయకరావుపేటలో అక్రమణదారుల ఆగడాలకు అడ్డూఅదుపూ లేకుండా పోతోంది. కొంతమంది ఆక్రమణదారులు పంచాయితీ లేఅవుట్‌లలో కేటాయించిన స్థలాలను ఆక్రమించుకుని అమ్మేసుకోగా మరికొంతమంది దర్జాగా ఇళ్ళు కట్టుకుంటున్నారు. ఇలాంటి ఆక్రమణ దారులవిషయంలో అధికారులు కఠినచర్యలు తీసుకో కపోగా కొంతమంది అధికారులు ఆక్రమణదా రులకుఅండగా నిలుస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల పాయకరావుపేటలో కొంతమందిఆక్రమణదారులు మిగతా11లో

## సైబర్ నేరాలపై తస్మాత్ జాగ్రత్త



6లో

**మ్యాజిక్ బ్రిక్స్ హోసింగ్ డాట్‌కమ్ 99**

**యాక్సిస్, ఓఎల్ఎక్స్‌ల పేరిట మోసాలు**

**విశాఖలో 40కి పైగా కేసులు నమోదు**

**రాజస్థాన్‌లోని భరత్‌పూర్, అల్వార్ జైపూర్**

**పరిసర ప్రాంతాలకు దర్యాప్తు బృందం**

# అభిరుచులలో రారాజు స్టాంపుల సేకరణ

**యువతను జ్ఞానం, ఆనందాన్ని అన్వేషించేలా ప్రేరేపించాలి**

**ఏయూ వీసీ పీవీజీడీ ప్రసాద్‌రెడ్డి**



11లో

**వైఎస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షులుగా**

# పంచకర్ల రమేష్‌బాబు!

విశాఖపట్నం, నవంబర్ 23, ప్రభాతవార్త



విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులుగా మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబును ఆ పార్టీ అధిష్టానం నియామకం చేసినట్టు తెలుస్తోంది. రాష్ట్రంలోని 26 జిల్లాలకు దాదాపు ఏడాది క్రితం కొత్త అధ్యక్షులను నియామకయ్యారు. ఈ 26 జిల్లాల్లో కొన్ని జిల్లాలకు మిగతా11లో

# కులం చూడం, మతం చూడం, పార్టీలు చూడం.. అర్హతే ప్రామాణికం

**అదే జగనన్న రాజ్యం : పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్**

అల్లిపురం, నవంబర్ 23, ప్రభాతవార్త



89వ వార్డు నందు వార్డు ఇంచార్జ్ దొడ్డి కిరణ్ ఆధ్వర్యంలో అప్పల నరసింహకాలనీ సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నందు పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గతతంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో మంజూరు చేయబడిన నాలుగు వర్కులకు మొత్తం 20లక్షలు నిధులతో కూడిన రోడ్లు డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఉన్నారు. తదనంతరం 400గడప లను సందర్శించి వారికి అందుతున్న ప్రభుత్వ పధకాల గురించి , వారి సమస్యలను అడిగి తెలుసుకుఒని వాటికి పరిష్కారాల కోసం సంబందిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు స్థానిక నాయకులు సచివాలయం సిబ్బంది, ఆర్పీలు, వాలంటీర్లు, యువత, మహిళలు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీసంపత్ వినాయగర్ దేవాలయంలో హుండీ లెక్కింపు

అల్లిపురం, నవంబర్ 23, ప్రభాతవార్త



ఆశీలమెట్ట నందు వేంచేసిన శ్రీ సంపత్ వినాయగర్ దేవాల యంలో బుధవారం హుండీ లెకి ్కంపు 27వ రోజులకు గాను రూ. 18,58,006/-బంగారం నిల్, వెండి-276గ్రాములుగాను, యుఎస్‌ఏ డాలర్స్ 75, సింగపూర్ డాలర్ ్స 54, ఇంగ్లాండ్ పౌండ్ ్స 10, శ్రీలంక రూపాయలు 100, చెక్ ్బ-111, వచ్చినట్లు ఆలయ ఫౌండర్ ఫ్యామిలి మెంబర్ అయిన టిఆర్ చోళన్ తెలిపారు. ఈ హుండీ లెక్కింపుకార్యక్రమానికి శివజ్యోతి, శ్రీ వెంకటేశ ్వర సేవా సంఘం సభ్యులు దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీ దారులగా వి.వసంతకుమార్ వచ్చారు. దేవాలయం సిబ్బంది జి గోవిందరెడ్డి, డిఎస్ ప్రసాద్ ఈ అప్పలరాజు,భక్తులు, బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లంకవానిపాలెంలో శ్రీసత్యసాయిబాబా జన్మదిన వేడుకలు

అల్లిపురం, నవంబర్ 23, ప్రభాతవార్త



లంకవానిపాలెం గ్రామంలో బుధవారం శ్రీ సత్యసాయిబాబా స్వామి వారి 97వ జన్మదినవేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారి వేకువజామున 5గంటల నుంచి శ్రీ స్వామివారి నగరసంకీర్తన ప్రారంభమైంది. శ్రీ భగవాన్ సత్యసాయిబాబా వారి పత్రాలతో, కొళాటాలు నడుమ, శ్రీభగవాన్ సత్యసాయిబాబా వారి 97వ జన్మదిన వేడుకల ఘణంగా జరుపుకున్నారు. అనంతరం అన్నసమారాధన కార్యక్రమం కూడా నిర్వహించారు. అలాగే సత్యసాయిబాబా వారి భజన కార్యక్రమం కూడా కనులవిందుగా నిర్వహించారు. భజన కార్యక్రమం అనంతరం స్వామివారి కేక్ కటింగ్ చేయడం అయినది. సత్యసాయిబాబా వారి మందిరం నిర్మించుటకు అనేక మంది భక్తులు భారీ గా విరాళములు ఇవ్వడం జరిగింది. సత్యసాయిబాబా జన్మదిన వేడుకలలో గ్రామ ప్రజలు, పెద్దలు, పిల్లలు, మహిళలు, యువకులు, పాల్గొని శ్రీ స్వామివారి ఆశీస్సులు పొందారు. శ్రీ బాబా వారి జన్మదినవేడుకలలో ముఖ్యఅతిధిగా లంకవానిపాలెం గ్రామ సర్పంచ్ వేచలపు దొరబాబు పాల్గొని స్వామి మందిరం నిర్మాణానికి తన వంతుగా విరాళం ఇస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఇక అనేకమంది భక్తులు కూడా స్వామివారి మందిరానికి విరాళములు ప్రకటించడం జరిగింది. అలాగే ఈకార్యక్రమానికి ఎక్స్ సర్పంచ్ అవగడ్డ సోంబాబు , కోరుపోలు స్వామి నాయుడు, కె కోటపాడు మండలం (కోఆర్డినేటర్) కిల్లాడ రామకృష్ణ, యూత్ కొఆర్డినేటర్ కె కోటపాడు మండలం కిల్లడ కృష్ణ సహాయక కోఆర్డినేటర్ గొర్రిపాటి రాము, (లంకవాని పాలెం భజన మండలి కన్వీనర్) వేచలపు స్వామినాయుడు, సింగంపల్లి ఈశ్వరరావు, అంగనపూడి టీచర్ పైదిత ల్లమ్మ , ప్రజలు కూడా పాల్గొని శ్రీ సత్యసాయిబాబా ఆశీస్సులు పొందారు.



# రైల్వే సమస్యలపై చర్యలు కొరకు డిఆర్ఎం అనూప్‌సత్పతిని కలిసిన ఎంపీ ఎంవివి, ఆడారి ఆనంద్‌కుమార్

అల్లిపురం, నవంబర్ 23, ప్రభాతవార్త



విశాఖపట్నం నియోజకవర్గ పరిధిలో గల రైల్వే సమస్యలపై చర్యల కొరకు డివిజనల్ రైల్వే మేనేజర్ అనూప్‌సత్పతితో కలిసి బుధవారం విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ, పశ్చిమ నియోజవకర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్‌లు రైల్వే సమస్యలపై చర్చించారు. రైల్వే డివిజనల్ మేనజర్ విశాఖపట్నం ఎంపీ ఎం వి వి సత్యనారాయణతో, విశాఖ పశ్చిమ నియోజవకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్‌లతో కలసి రైల్వే సమస్యల పరిష్కారం కొరకు వినతిపత్రం అంజేయడం జరిగిందన్నారు. ఈసమావేశంలో పలు సమస్యలు 56వ వార్డు గవరకంచరపాలెం నుండి దాయనందనగర్ వరకు పాదచారులకు అండర్పాస్ నిర్మాణం, పోర్టు మరియు రైల్వే సరిహద్దుల మధ్యలో రాజీవ్‌కాలనీ నందు డ్రైనేజీ నిర్మాణం 57వ వార్డు నందు సుభాష్‌నగర్ నుండి రైల్వే లోకోషెడ్డ్ వరకు కొత్త రోడ్డు నిర్మాణం, మర్రిపాలెం శ్యామ్ నగర్ నుంచి నూతన డ్రైనేజీ నిర్మాణం 89వ వార్డు నందు కొత్తపాలెం వద్ద గల అండర్ బ్రిడ్జిని వెడల్పు చేసి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడటం, ఎల్లపు వాని పాలెం ఊరు, అనుకోని ఉన్న వ్యవసాయ భూములకు ఎలక్ట్రికల్ లైన్ ఏర్పాటు చేయడం కొరకు అనుమతులు మంజూరు. 90వ వార్డు నందు గవరవీధి నందుగల డ్రైనేజీ కి రిటైనింగ్ వాల్ , నిర్వహణకు అనుమతులు, 91, 92వ వార్డుల నందు భాజీ జంక్షన్ ఎస్సీ కాలనీ దిగువ నుంచి స్మశానం వరకు రోడ్డు నిర్మాణం కు అనుమతుల కావాలని , వెంకటాపురం నందు గల ఐదు మతాల నుండి భారి వాహనాలు మరియు రవాణా వాహనాలు వెళ్లే విధంగా రోడ్డు నిర్మాణం చేపట్టడం చర్యలు గురించి చర్చించడమైనది. ఈసమస్యలపై వ్యక్తిగతంగా పరిశీలించి పర్యటించి తగు చర్యలు తీసుకుంటామని డివిజన్ రైల్వే మేనేజర్ సత్పతి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో బెహరాభాస్కరరావు, కోఆప్షన్‌మెంబర్, పి వి సురేష్, స్థాయి సంఘం సభ్యులు దొడ్డి కిరణ్, నమ్మి శ్రీను, ఐతం శెట్టి గోపి, మల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# కొటక్ సేల్షియన్ స్కూల్ టీచర్‌కు సత్కారం.. మెమెంటో అందజేత

అల్లిపురం, నవంబర్ 23, ప్రభాతవార్త



కొటక్ సలేషియన్ స్కూల్ లో జరిగిన డైమండ్ జూబ్లీ వేడుకల్లో భాగంగా స్కూల్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కొటక్ స్కూల్ విద్యార్ధిని పి సుధరాణి కి నిబద్ధతతో కూడిన సేవలందించినందుకు గాను ఆమెకు స్కూల్ ప్రిన్సిపాల్ అండ్ కరస్పాడెంట్ జె.యల్ రవికుమార్ నేతృత్వంలో గౌరవ సత్కారం చేశారు. ఈ సందర్భంగా స్కూల్ ఉపాధ్యాయుని సుధరాణి మాట్లాడుతూ తాను చదివిన స్కూల్ లోనే తాను టీచర్ గా పనిచేయడం తనకు చాలా సంతోషంగా వుందన్నారు. ఈ డైమండ్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొటక్ స్కూల్ లో విద్యార్ధులను మంచి భావిభారత పౌరులుగా తయారు చేస్తున్న కొటక్ స్కూల్ యాజమాన్యంతో పాటు తనవంతు టీచర్ గా పాత్ర వున్నందుకు చాలా సంతోషంగా వుందని అన్నారు. ఈనేపధ్యంలో స్కూల్ ప్రిన్సిపాల్ జె యల్ రవికుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# వైకాపా పాలనలో గ్రామాల అభివృద్ధి శూన్యం

**-మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ**

అనకాలపల్లి, ప్రభాతవార్త




రాష్ట్రంలోని పంచాయితీ వ్యవస్థను నిర్వర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం పంచా యితీలకూ ఇస్తున్న నిధులను ముఖ్యమంత్రి వైయస్‌జగన్మోహన్‌రెడ్డి దారిమళ్లిస్తున్నాడని మాజీ శాషన సభ్యులు పీలా గోవిందసత్యనారాయణ ఆరోపించారు. వైకాపా పాలనలో గ్రామల అభివృద్ధి పై చర్చకు సిద్దమా అని ప్రశ్నించారు. కేంద్రం పచాయితీలకు ఇస్తున్న నిధులు జగన్‌రెడ్డి బినామీల జేబుల్లోకి వెళ్తున్నాయని అన్నారు. మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం నినాదానికి వైకాపా పాతరవేసిందని అన్నారు. ముఖ్యమంత్రి జగనో ్మహన్‌రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ ను వదిలి గ్రామాలలో పర్యటిస్తే ప్రజల పడుతున్న బాధలు తెలుస్తాయని అన్నారు. బుధవారం అనకాపల్లి పట్టణం గవరపాలెంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వైకాపా ప్రభుత్వం దరిమళ్ళించిన 8600కోట్ల రూపాయలను తక్షణమే ఆయా పంచాయితీలకు విడుదల చేయాని డిమాండ్ చేశారు. జగన్‌మెహన్‌రెడ్డి పాలనంతా దోచుకోవడం-దాచుకోవడమే అని అన్నారు. పంచాయితీల నిధులు లాగేసుకుంటే గ్రామాల అభివృద్ధి ఎలా సాధ్యం అవుతుందని అన్నారు. నిధుల లేమి వలన గ్రామాలలో పరిశుభ్రత లేక సీజనల్ వ్యాధులు ప్రభులులుతున్నాయని అన్నారు. గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ కూ కూడా డబ్బులు లేకుండా చేశారని అన్నారు. ఈక్యాక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి సిద్ధిరెడ్డి శ్రీనివాసరావు, పచ్చికూర రాము, మండల తెలుగు యువత అధ్యక్షులు మరపురెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మహాచండీ హోమం రుద్రాభిషేకం నిర్వహణ

**-ఎంవిఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు**

అనకాపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త



సర్వేజనా సుఖినోభవంతు ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని లోకకళ్యాణార్ధం ప్రముఖ వ్యాపారవేత్త ఎం వి ఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు కుటుంబ సమేతంగా గాజువాక ముత్యాల గార్మెంట్స్ కంపెనీ నందు కార్తీక మాసం బహుళ అమావాస్య పురస్కరించుకొని లక్ష్మీనారాయణ శివపార్వతుల కు ప్రీతయిన రోజున ప్రత్యేక పూజలు ముత్యాల వెంకటేశ్వరరావు నిర్వహించారు. ప్రముఖ చతుర్వేద వేద పండితుల సారధ్యంలో విగ్నేశ్వరపూజతో మొదలుపెట్టి చండీ హెమం, మహోఉపన్యాస పూర్వక రుద్రాభిషేకం , నగగ్రహ నక్షత్ర చండీ హమం , చతుర్విధ పారాయణం, నవగ్రహాల మండపారాధన,జపాలు, హోమాలు, వేదమంత్రాలతో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల వెంకటేశ్వరరావు సతీమణి సూర్యకుమారి, తనయులు రాజేశ్‌బాబు, సతీష్‌బాబు , ఎంవిఆర్ యువసేన సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కంటి పరీక్షలు శతశాతం పూర్తి చేయాలి

**డిఎం అండ్ హెచ్ ఓ డా.ఏ హేమంత్**


అనకాపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త



జిల్లాలో విద్యార్ధులకు శత శాతం కంటి పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ.హేమంత్ పిలుపు నిచ్చారు. బుధవారం ఎన్టీఆర్ అసుపత్రిలో నిర్వహించిన జిల్లా అంధత్వం నివారణ సంస్థ ప్రధమ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా అంతటా నాణ్యమైన సేవలు అందించడం కంటి జాగ్రత్తల పట్ల అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. స్వచ్ఛంద సంస్థల ద్వారా నేత్రదానం గూర్చి విస్తృత కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అంధత్వ నివారణకు ప్రైవేటు ఆసుపత్రులు, స్వచ్ఛంధ సంస్థలు తమ పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. జిల్లాలో అంధత్వం ఏ మేరకు ఉంది బాధితులు ఎంతమంది వారికి ఏ విధమైన చికిత్స జరుగుతున్నది అనే అంశాలపై ఎప్పటికప్పుడు చర్చ జరగాలన్నారు. అంధత్వం గల వారిని గుర్తించొఇ ఐ క్యాంప్ ్స ద్వారా మెరుగైన చికిత్స అందించాలన్నారు. కమిటీ కన్వీనర్ డాక్టర్ జి వి రమణ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు పీహెచ్సీల ద్వారా అందజేస్తున్న కంటి వైద్య చికిత్సలు గురించి వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు 2158మందికి క్యాటరాక్ట్ ఆపరేషన్లు చేశామన్నారు. 50పాఠశాలలలో 13395 విద్యార్థులకు పరీక్షలు చేసినట్లు తెలిపారు. వారిలో 840మందికి కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించామన్నారు. డాక్టర్ వైయస్సార్ కంటి వెలుగు పథకంలో 94,494మంది వృద్ధులకు పరీక్షలు నిర్వహించామని వారిలో 33,313మందికి కళ్ళజోళ్ళు అందించామని వివరించారు. కంటి జాగ్రత్తలు అంధత్వం నివారణపై అవగాహన కలిగించేందుకు ఐ క్యాంప్స్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మరింత ప్రభావవంతంగా చేపట్టేందుకు సభ్యులు తమ సలహాలు సూచనలు తెలియజేయాలని కోరారు. ఈసమావేశంలో ఎన్టీఆర్ ఆసుపత్రి సూపర్టెంట్ డాక్టర్ పి శ్రావణ్‌కుమార్, సభ్యులు డాక్టర్ కామేశ్వర గుప్తా, డిపిఆర్ఓ డి సాయిబాబా, కె దేవుడు, ఎం నాగమణి, శంకరఫౌండేషన్ కె వేణుగోపాల్, పుష్పశ్రీ ఆసుపత్రి పి వెంకటేష్, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అనంత పద్మనాభుని మెట్ల పంక్తి దీపోత్సవ కార్యక్రమంలో రూపాకుల రవికుమార్

అల్లిపురం, నవంబర్ 23, ప్రభాతవార్త



శ్రీ అనంతపగ్మనాభుని మెట్ల పంక్తి దీపోత్స వ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ వైద్య విభాగ కన్వీనర్ ఆంధ్రప్రదేశ్ రూపాకుల రవికుమార్ పాల్గొన్నారు. బుధవారం సాయంత్రం నిర్వహించిన దీపోత్స వ కార్యక్రమంలో అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీస్వామివారిని దరి ్శంచుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక బహుళ అమావాస్య రోజున జరిగే ఈకార్యక్రమానికి లక్షలాదిమంది భక్తులు ముఖ్యంగా మహిళలు ఈకార్యక్రమంలో పాల్గొని స్వామివారికి భక్తిశ్రద్ధలతో దీపారాధనలు చేసి శ్రీస్వామివారి ఆశీస్సులు అందుకుంటారని అన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ఎస్ శ్రీలక్ష్మి, యస్ మహేష్, ఎస్ చాతుర్య, క్షీరాబ్ధి , ద్యుతి, గేదెల శ్రీహరి, పి కృష్ణారావు, రెడ్డిపల్లి శ్రీనివాసరావు, గౌరి రెడ్డి, బర్ల కనకమ్మ, హంస మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కండేపల్లి దగ్గర సత్యసాయి క్యాన్సర్ హస్పిటల్

**-క్యాన్సర్ అధ్యయన కేంద్రం ప్రారంభం -పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి రొంగలి, ఎంపీపీ, జెడ్పిటిసిలు**



అల్లిపురం, నవంబర్ 23, ప్రభాతవార్త

సత్యసాయిబాబా 97వ జయంతి సందర్భంగా బుధవారం ఉదయం శృంగవరపు కోట నియోజకవర్గంలో చిన్న కండేపల్లి గ్రామము దగ్గర సత్యసాయి క్యాన్సర్ ఆసుపత్రి, క్యాన్సర్ అధ్యయన కేంద్రం ప్రారంభించి హోమము, పూజా కార్యక్రమంలో స్వామీజీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం, ఎస్.కోట ఎంపీపీ ఎస్ సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ సుధా రాజు, జడ్పిటిసి ముమ్ములూరి వెంకటలక్ష్మి, ఎస్ కోట సర్పంచ్ సంతోషి కుమారి, గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు , ఇతర ముఖ్య నాయకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఎన్నికల మేనిఫెస్టో పవిత్ర మత గ్రంథాలుగా భావించి అమలు చేస్తున్న ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం

**పశ్చిమ నియోజవకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్**

అల్లిపురం, నవంబర్ 23, ప్రభాతవార్త



62వ వార్డు నందు వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు ఆధ్వర్యంలో జాలారి వీధి సచివాలయం పరిధిలో 46వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నందు పశ్చిమ నియోజవకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనంతరం 400గడప లను సందర్శించి వారికి అందుతున్న ప్రభుత్వ పధకాల గురించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటికి పరిష్కారాల కోసం సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ ప్రభుత్వం ఎన్నికలలో చెప్పిన విధంగా మేనిఫెసో ్ట యే పవిత్ర మత గ్రంధాలుగా భావించి పేద ప్రజల సంక్షేమ అభివృద్ధి ఫలాలను ఎటువంటి కుల మత, వర్గ వైసమ్యాలు లేకుండా అర్హత ప్రామాణికంగా తీసుకొని ప్రతి గడపగడపకు ప్రభుత్వ పధకాలను ఎటువంటి అవినీతి లేకుండా అందజేయడం ద్యేయంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తుందని రానున్న ప్రభుత్వం పని చేస్తుందని రానున్న కాలంలో ఇటువంటి ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని ప్రతి లబ్ధిదారులును పాల్గొన్న ప్రజలను సమన్వయకర్త ఆనంద్‌కుమార్ కోరడం జరిగింది. ఈకార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు పి వి సురేష్, 40వ వార్డు కార్పొరేటర్ నాగేశ్వరరావు, 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధా ఇంచార్జ్ దాడి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ పిల్లా కన్నబాబు, పీలా మాధవి, బిశెట్టి గణేష్, 90వ వార్డు నమ్మి శ్రీను, 89వ వార్డు అయితంశెట్టి గోపి రావాడ అప్పారావు, జి కామేశ్వరరావు, జి లక్ష్మణరావు, డా.చింతాప్రభాకర్, సూరాడ అనుదీప్ జి ఎల్ వి నరేష్, ఆడారి నాగరాజు,వెంకటరత్నం, చంటి సింగారపు సత్యనారాయణ, రఘునాధరెడ్డి, పరశరాం, భూషణం,యమ్ జగన్ జి నాగేంద్ర వెంకట అప్పారావు, రామకృష్ణ, భారతి, అనంతలక్ష్మి, నియోజకవర్గంపు స్పందన బాబురావు, సంపత్ వార్డు నాయకులు సచివాలయ సిబ్బంది, ఆర్పీలు, వాలంటీర్లు, యువత, మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక విద్యలో నైపుణ్యాల కొరతను అధిగమించాలి

**గీతం స్తుతి కార్యక్రమంలో నిపుణుల సూచన**

రుషికొండ, నవంబర్ 23, ప్రభాతవార్త



పారిశ్రామిక రంగంలో ఆటోమేషన్ పెరుగుతున్నప్పటికి 21లక్షలకు పైగా ఉద్యోగాలు ఉన్నాయని ఐతే యువతరం తగిన నైపుణ్యాలను సాధించినప్పుడే అవకాశాలు చేజిక్కించుకోగలరని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో బుధవారం ప్రారంభమైన స్తుతి కార్యక్రమంలో నిపుణులు సూచించారు.ఇంజనీరింగ్, సైన్ ్స పరిశోధనలను ప్రోత్సహించడానికి , అద్యాపకులలో, విద్యార్థులలో అవగామన పెంచడానికి భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం (డిఎస్‌టి) ఆంధ్రప్రదేశ్ లో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ద్వారా నిర్వహిస్తున్న స్తుతి కార్యక్రమంలో బాగంగా అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ మేధడ్స్ ఫర్ ఆటోమొబైల్ అప్లికేషన్ ్స శిక్షణను ఎయు సెంటర్ ఫర్ నానో టెక్నాలజీ డైరెక్టర్ డా.రాంజీ ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకులు నిరంతరం అధ్యయనం ద్వారా నైపుణ్యాలను పెంచుకోవాలని అందుకు స్తుతి వంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. నూతన అంశాలపై అవగాహన పెరగడానికి స్వదేశీ, విదేశీ విశ్వవిద్యాలయాల నిపుణులతో నెట్‌వర్కింగ్ అవసరమన్నారు. ఇండస్ట్రీ 4.0లో భాగంగా విద్యార్థులు 3డి ప్రింటింగ్, కృత్రిమ మేధ, మిషన్‌లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ వంటి అ ంశాలపై నైపుణ్యాలను సాదించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ సి విజయశేఖర్ మాట్లాడుతూ పరిశోధలకు ఉపయోగించే శాస్త్ర పరికరాల వెనుక సిద్దాంతాన్ని అర్ధం చేసుకోవాలన్నారు. గీతం మెకానికల్ ఇంజనీరింగ్ అధిపతి ప్రొఫెసర వి.శ్రీనివాస్ మాట్లాడుతూ డిఆర్‌డిఓ సహ హెచ్‌పిసిఎల్ వంటి పరిశ్రమలతో కలిసి తాము పనిచేశామని పదార్ధ విజ్ఞానంపై పరిశోధనలకు అధునాతన ప్రయోగశాలలను అబివృద్ధి చేశామన్నారు. గీతం స్తుతి ప్రాజెక్టులో వివిధ కళాశాలల అద్యాపకులకు పరిశోధనలకు తమ ప్రయోగశాలలో వివిధ ప్రాజెక్టులపై అవగాహన కలిగిస్తామన్నారు. ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ బళ్ళ శ్రీనివాసప్రసాద్ మాట్లాడుతూ గీతం స్తుతి ప్రాజెక్టులో భాగంగా ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాలలోని వివిధ కళాశాలలో ఇప్పటి వరకు 7శిక్షణా కార్యక్రమాలను ఏడాది పొడవునా నిర్వహించామని తద్వారా దాదాపు 350మంది అధ్యాపకులు ప్రయోజనం పొందారని తెలిపారు. స్తుతి ప్రాజెక్టు నిర్వహణ ద్వారా భారత శాస్త్ర సాంకేతిక విభాగం డిఎస్‌టి గీతం ప్రాజెక్టు లను గీతంలో సమీక్షించి డిఎస్‌టి అనుమతికి పంపడం జరుగుతుందని వెల్లడించారు. అధ్యాపకులలో పరిశోధనా కాంక్షను పెంచడం స్తుతి ప్రాజెకుట అంతిమ లక్ష్యం అని ఆయన తెలిపారు. కార్యక్రమంలో శిక్షణ కార్యక్రమం కోఆర్గినేటర్ ప్రొఫెసర్ డి శివప్రసాద్, డా.వీఎస్ఎన్ వెంకటరమణ, కార్యదర్శి డా.పి శ్రీనివాసరావు, డా.సిహెచ్ శోభ పాల్గొని ప్రసంగించారు. ఈనెల 29వ తేదీ వరకు జరిగే శిక్షణ కార్యక్రమంలో పాల్గొనడానికి దేశం నలుమూలల నుంచి అధ్యాపకులు హజరయ్యారు.

# విశాఖ ఉత్తర నియోజవకవర్గం వైసీపీ శ్రేణుల ఆత్మీయ కలయిక

అల్లిపురం, నవంబర్ 23, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో బుధవారం ముడసర్లోవ పార్కులో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్యంగా రాబోయే ఎన్నికల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినందుకు రాష్ట్ర ముఖ ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కె కె రాజు ని అభినందిస్తూ ఆత్మీయంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం వి వి సత్యనారాయణ, మాజీ మంత్రి జిల్లా అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లి గణేష్‌కుమార్, పశ్చిమనియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే యస్ ఏ రహ్మాన్, పంచకర్ల రమేష్‌బాబు, తైనాల విజయ్‌కుమార్, కార్పొరేషన్ చైర ్మన్లు సీతం రాజుసుధాకర్, చొక్కాకుల లక్ష్మి, వెంటరావు, కాయల వెంకటరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ ఎటువంటి వెనకడుగు వేయకుండా విశాఖ ఉత్తర నియోజవకవర్గం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిస్కరిస్తూ ప్రజల అభిమానాన్ని చూడడమే కాకుండా అదే క్రమంలో పార్టీ అప్పజెప్పిన ప్రతి బాద్యతను తూచా తప్పకుండా పాటిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదరణ పొందారని కొనియాడారు. వచ్చే ఎన్నికలల్లో విశాక ఉత్తర నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన నేపద్యంలో కార్యకర్తలందరూ సమిష్టిగా పనిచేసి అత్యధిక మెజార్టీతో కె కె రాజు ని గెలిపించాలని కోరారు.





## న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- ఇంటర్ లేదా డిగ్రీ
- స్థానికంగా నివాసం
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు**

ఎంవిపికాలనీ, సింధియా, పెందుర్తి, ములగాడ, స్టీల్‌ప్లాంట్, ఎన్ఏడి, కె.కోటపాడు, రావికమతం, దేవరాపల్లి, నాతవరం, రోలుగుంట

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 26-11-2022 శనివారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్ నెంబర్ 9848306312

## పైపులైన్ పనులు త్వరగా పూర్తి చేయాలి



**ఇచ్ఛాపురం, నవంబర్ 23 ప్రభాతవార్త :** ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ (ఎఐఐబి) నిధులతో చేపడుతున్న పైపులైన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని పబ్లిక్ హెల్త్ సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజారావు ఆదేశించారు. 58 కోట్ల రూపాయలతో మున్సిపాలిటీలో నిర్మిస్తున్న తాగునీటి పైపులైన్ విస్తరణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎన్.రమేష్, డిఇ సుధాకర్, ఎఇ పృద్వీ, కామేష్, మరియు బ్యాంకు బృందం పాల్గొన్నారు.

## లోక కళ్యాణార్థం మహారుద్రాభిషేకం



**రేగిడి, నవంబర్ 23 ప్రభాతవార్త :** శ్రీకాకుళం జిల్లా గార మండలం బైరి గ్రామంలో గల శ్రీరామానందమయి దివ్యక్షేత్రంలో రేగిడి మండలం ఖండ్యాం గ్రామానికి చెందిన సహస్ర చండీ మహాయజ్ఞ బిరుదాంకితులు శ్రీవిద్యోపాసకులు అంపోలు ఉమారుద్ర కోటేశ్వరశర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు దార్లపూడి బుజ్జిబాబుశర్మ సమక్షంలో ఆలయ ధర్మకర్త రాజేశ్వరరావు పర్యవేక్షణలో లోక కళ్యాణార్థం శ్రీసుబ్రహ్మణ్య పాశుపత సంపుటిత పాశుపత మహారుద్రాభిషేకం కార్యక్రమం 108 మంది రుత్వికులతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెల్లవారుజాము నుంచి 108 మంది రుత్వికులు సుబ్రహ్మణ్య పాశుపతం, రుద్రపారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా అంపోలు రుద్రకోటేశ్వరశర్మ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కార్తీకమాసం మాస శివరాత్రి కృషాంగారక చతుర్ధశి కావడంతో లోక కళ్యాణార్థం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. గత 12 సంవత్సరాలుగా ఈ విధమైన కార్యక్రమాలు లోక కళ్యాణార్థం కార్తీకమాసం సమయంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 108 మంది దంపతులు అభిషేకం కార్యక్రమం నిర్వహించారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 108 మంది రుత్వికులు, వందల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అధ్వాన్నంగా బిటిరోడ్డు



**గార, నవంబర్ 23 ప్రభాతవార్త :** మండలంలోని కొర్లాం పంచాయతీ కుమ్మరిపేటకు వెళ్లే రహదారి అధ్వాన్నంగా ఉంది. సుమారు పది సంవత్స రాల క్రిందట వేసిన ఈ రహదారి పూర్తిగా దెబ్బ తింది. నిత్యం స్కూలు పిల్లలు, రైతులు మెయిన్‌రోడ్డుకు వెళ్లాలంటే ఈ రహ దారి గుండా వెళ్లాలి. అంతేకాకుండా వత్స వలస పంచాయతీలో జరుగుతున్న ఆక్వా కల్చర్‌కు కూడా ఈ రహదారే ముఖ్యం. రోడ్డు పాడవడంతో ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు, పాద చారులకు ఇబ్బంది కలుగుతుంది. కావున ఈ రోడ్డును మరలా బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా సత్యసాయి దీక్షా కార్యక్రమాలు

### – మారుతీ నగర్ సహా పలు మందిరాల్లో అన్నసంతర్పణలు



**నరసన్నపేట, నవంబర్ 23 ప్రభాతవార్త :** నరసన్నపేట స్థానిక మారుతి నగర్ శ్రీసత్యసాయి మందిరంలో స్వామి వారి 97వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. 97 రోజుల పాటు తాము రూపొందించుకున్న పలు కార్యక్రమాల ద్వారా ప్రజలకు సత్యసాయి ఆధ్మాత్మిక ఫలాలను అందించారు. ఇందులో భాగంగా పిల్లల్లో, యువతి యువకుల్లో ఆధ్యాత్మిక భావాలు మెరుగుపర్చడానికి విలువలను పెంపొందించడానికి క్రమశిక్షణ కలిగిన జీవన విధానానికి స్వామి దివ్య సందేశంలోని పలు సంఘటనలను, రోల్‌ప్లేలు, నాటకాలు, వ్యాసరచన పోటీల ద్వారా పరిచయం చేశారు. 108 మంది మహిళలతో సత్యసాయి వ్రతాలను నిర్వహించారు. స్వామి జన్మదినం సందర్భంగా 2వేల మందికి అన్నసంతర్పణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కన్వీనర్ వివిఎస్ఎస్ఎన్‌మూర్తి, కన్వీనర్ ఎంఎల్. నాయుడు, జిల్లా మహిళా సేవాదళ్ సమన్వయకర్త ఎం.అమ్మాయమ్మ, ఆర్.అప్పలస్వామి, నాగేశ్వరరావు, ముద్దాడ గోపాల రావు, ఎల్.వి. రమణ, తర్ర జగ్గునాయుడు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యసాయిబాబా జయంతి



**సంతబొమ్మాళి, నవంబర్ 23 ప్రభాతవార్త :** భగవాన్ సత్యసాయి బాబా జయంతి వేడుకలు మండలంలో సాయి మందిరాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నౌపడ సాయి మందిరంలో ఉదయం నగర సంకీర్తన నిర్వహించారు. జొన్నలపాడు, మర్రిపాడు, తదితర ప్రాంతాల్లో ఉదయం అభిషేకాలు నిర్వహించి సామూహిక సాయి పూజలు నిర్వహించారు. శ్రీలక్ష్మి గణపతి పీఠాధిపతి విధాత నాగేశ్వరశర్మ ఆధ్వర్యంలో విశేష పూజలు, హారతి నిర్వహించారు. వచ్చిన భక్తులకు భగవత సత్సంగము నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, నారాయణసేవ నిర్వహించారు. శ్రీసత్యసాయి విద్యార్థులు పాల్గొని సత్సంగము, భజనలు నిర్వహించారు. సాయంత్రం ఊయలసేవ నిర్వహించి కేక్ కట్ చేసి బాబా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం దీనులకు, పేదవారికి దుప్పట్లు, చీరలు పంచారు. అలాగే వేదపండితులకు సన్మానం చేశారు. మహాహారతి, కర్పూరం హారతి నిర్వహించారు. వచ్చిన భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మందిరం కన్వీనర్ చెన్నూరు మురళి, చెన్నూరు సూరిబాబు, ఎం.చంద్ర మాస్టారు, నీలకంతం మాస్టారు తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిని నరసన్నపేటలో ఇచ్ఛాపురం వైస్ చైర్‌పర్సన్ ఉళాల భారతీదివ్య మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు.

## బాలల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలి

### – ఎంఇఓ దుప్పల రామారావు



**ఆమదాలవలస, నవంబర్ 23 ప్రభాతవార్త :** మనబడి, నాడునేడు కార్యక్రమంతో పాటు మన పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలన్నింటినీ సద్వినియోగం చేసుకుని, బాల బాలికల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని మండల విద్యాశాఖాధికారి దుప్పల రామారావు పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ పరిధిలో గల లక్ష్మినగర్ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు పేడాడ వెంకటరమణమ్మ అధ్యక్షతన జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అమ్మఒడి పథకం, జగనన్న గోరు ముద్ద, జగనన్న విద్యాకానుకలో పిల్లలకు అందించిన యూనిఫాం, బెల్ట్, బూట్లు తప్పని సరిగా పిల్లలందరూ ఉపయోగించేటట్లు ఉండాలని సూచించారు. జగనన్న విద్యాకానుక కిట్‌లో అందించిన పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు తదితర అన్నింటికి బయోమెట్రిక్ అథెంటికేషన్ తీసుకుని ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని తెలిపారు. ప్రతిక్లాస్‌లో కూడా చదువులో వెనుకబడుతున్న పిల్లలను గుర్తించి, వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి బోధన జరగాలని సూచించారు. పాఠశాలకు అవసరమైన మౌళిక వసుతలలో స్థల సమస్య వల్ల కొంత మేరకు ఇబ్బంది ఉన్నప్పటికీ, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో పిల్లల భవిష్యత్తు కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖాధికారి పైడి కూర్మారావు, పాఠశాల క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ప్రశాంత్‌కుమార్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సత్యసాయిబాబా 97వ జన్మదిన వేడుకలు



**సంతకవిటి, నవంబర్ 23 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో బుధవారం కలియుగ ప్రత్యక్ష దైవం సహస్ర పూర్ణ చంద్ర కళాధారుడు, పరిపూర్ణ అవతారి నిజసేవ చైతన్యస్ఫూర్తి, విశ్వ కళ్యాణ చక్రవర్తి భగవాన్ శ్రీసత్య సాయిబాబా 97వ జన్మదినోత్సవ వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో మహా అన్నదానం, అలాగే వృద్ధులకు, వికలాంగు లకు, దివ్యాంగులకు, పేదలకు వస్త్రదానం చేశారు. అలాగే కొంత మందికి డబ్బులు, బియ్యం దానంగా ఇచ్చారు. బుధవారం 1008 దీపాలతో దీపోత్సవం చేశారు. అలాగే సాయంత్రం బాబాని పల్లకిలో నామసంకీర్తనతో ఊరేగించారు. గ్రామస్తులందరూ కడు భక్తిశ్రద్ధలతో ఆలయంలో పూజలు చేశారు. వస్త్రదాన కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గట్టి భాను, కమిటీ సభ్యులు శ్రీను, సాయి మాస్టార్, గాంధీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. చుట్టుప్రక్కల గ్రామాలైన గర్కిపాడు, మందరాడ, జానాం గ్రామాల్లో అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

## పారాపురంలో ఘనంగా శ్రీసత్యసాయి జయంతి



**కొత్తూరు, నవంబర్ 23 ప్రభాతవార్త :** కొత్తూరు మండలం పారాపురం గ్రామంలోని భగవాన్ శ్రీసత్యసాయి 97వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు గ్రామంలో పెద్ద ఎత్తున మహాన్నప్రసాద కార్యక్రమాన్ని జరిపారు. మహాన్నప్రసాద కార్యక్రమంలో గ్రామంలో ఉన్న భక్తులతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల నుంచి సుమారు 2వేల మంది భక్తులు పాల్గొని సత్యసాయి మహాన్నప్రసాదం స్వీకరించినట్లు సత్యసాయి మందిర సభ్యులు తెలిపారు. ఇదిలా ఉండగా మండలంలోని కొత్తూరు, మెట్టూరు, గూనభద్ర, ఒంద్రుజోల, నివగాం, ఆకులతంపర, మాకవరం, కురిగాం, కడుము తదితర గ్రామాల్లో కూడా సత్యసాయి జయంతి వేడుకలను ఆయా మందిర సభ్యులు ఘనంగా జరుపుకున్నారని పారాపురం సత్యసాయి మందిర సభ్యులు తెలిపారు.

## టిఎఆర్‌ఎల్ మండలస్థాయి శిక్షణ కార్యక్రమం



**సోంపేట, నవంబర్ 23 ప్రభాతవార్త :** సోంపేట మండలం స్థానిక ఎపి మోడల్ స్కూల్‌లో జరుగుతున్న రెండవ విడత టిఎఆర్‌ఎల్ నాలుగు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు సోంపేట మండల పాఠశాలల్లోని 3, 4, 5 తరగతులు బోధిస్తున్న ఉపాధ్యాయులకు తెలుగులో ఉన కృత్యాలను రిసోర్స్ పర్సన్స్ ఎం.సునీత, బి.వెంకటేష్, కె.శోభారాణిలు చేసి చూపారని మండల విద్యాశాఖాధికారి ఎస్.జోరాడు పేర్కొన్నారు.

## వైభవంగా బాబా జన్మదిన వేడుకలు



**బూర్జ, నవంబర్ 23 ప్రభాతవార్త :** చిన్నకురింపేట గ్రామంలో బాబా భక్తులు భగవాన్ శ్రీసత్యసాయిబాబా 97వ జన్మదిన వేడుకలు బుధవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాంప్రదాయ బద్ధంగా భక్తి శ్రద్ధలతో పూజలు, భజనలు నిర్వహించారు. బాబా చిత్రపటాన్ని గ్రామంలో ఊరేగింపు చేశారు. అనంతరం మధ్యాహ్నం అన్న సమారాధన చేశారు. చినకురింపేట, కెకె.రాజపురం, రాజుపేట, పి.ఎల్ దేవిపేట భక్తులు అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. లాక్కుపురం గ్రామంలో ఎంపిపి కర్నేని దీప ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా సత్యసాయిబాబా జన్మదిన వేడుకలను భారీగా నిర్వహించారు. బాలబాలికలు కోలాటం, పగటి వేషాలు వేసి ప్రజలను ఆకట్టుకున్నారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు. బూర్జ, తోటవాడ, మదనాపురం గ్రామాల్లో బాబా వేడుకలు నిర్వహించారు.

## నేడు గ్రామ వాలంటీర్ల నియామకాలకు ఇంటర్వ్యూలు

### –ఎంపీడీఓ చిన్నమ్ముడు



**కొత్తూరు, నవంబర్ 23 ప్రభాతవార్త :** జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల ప్రకారం మండలంలోని కొత్తూరు గూనభద్ర ఆర్అండ్ఆర్ కాలనీ, మాతల, గురండి, నీలకంఠాపురం, కుంటిభద్ర సచివాలయాల పరిధిలో ఖాళీగా ఉన్న ఏడు గ్రామ వాలంటీర్ల పోస్టుల నియామకాలకు ఆన్‌లైన్ ధరఖాస్తులు కోరుతున్నట్లు స్థానిక ఎంపిడిఓ బంట్రోతు చిన్నమ్ముడు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో విలేకర్లకు తెలిపారు. ఈ మేరకు ఇప్పటి వరకు 37 ధరఖాస్తులు స్వీకరించామన్నారు. స్వీకరించిన ధరఖాస్తుల్లో స్క్రూట్నీ అనంతరం 14 తిరస్కరించినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. మిగిలిన 23 ధరఖాస్తులను ఆమోదించి 24వ తేదీన కొత్తూరు మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నియామకాల గురించి ఇంటర్వ్యూలు జరుపుతామన్నారు. ఇదే విషయమై సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాల్లోని వాలంటీర్ పోస్టులకు ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సమాచారం ఇవ్వాల్సిందిగా సూచించారు. స్క్రూట్నీలో ఎంపిక కాబడిన అభ్యర్థులు విధిగా ఇంటర్వ్యూలకు హాజరు కావల్సిందిగా ఎంపిడిఓ చిన్నమ్ముడు కోరారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
గురువారం, 24 నవంబర్ 2022

## నరసన్నపేటకు సీఎం వరాల జల్లు

### –కృష్ణదాస్ అభ్యర్థనతో పలు పనులకు నిధులు మంజూరు







**నరసన్నపేట, నవంబర్ 23 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బుధవారం నరసన్నపేట పర్యటనలో భాగంగా జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష పత్రాల పంపిణీ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో వరాల జల్లు కురిపించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన ఈ బహిరంగ సభలో మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాస్ మొదట మాట్లాడుతూ నరసన్నపేట నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన పనులు, వాటికి నిధుల మంజూరు విషయంపై సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని అభ్యర్థించారు. వీటిపై సీఎం తన ప్రసంగంలో ప్రస్తావిస్తూ పలు పనులకు విస్తృతంగా నిధులు మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. నరసన్నపేట పట్టణ పరిధిలో ఆర్అండ్‌బి రోడ్డుని విస్తరిస్తూ సెంటర్ లైటింగ్ ఏర్పాటు కోసం రూ.10కోట్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. 4వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే విధంగా మడపాం ఎత్తిపోతల పథకానికి రూ.15కోట్లు నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. సారవకోట మండలం బొంతు ఎత్తిపోతల పథకం మిగిలిన పనులకు పూర్తి చేయడానికి రూ.40కోట్లును మంజూరు చేస్తున్నామన్నారు. నరసన్నపేట పట్టణంలోని రాజుల చెరువు అభివృద్ధికి రూ.5 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నామన్నారు. గుప్పిడిపేట వద్ద సముద్రపు నీరు గ్రామాల్లోకి, పంట పొలాల్లోకి చేరకుండా ఆటోమెటిక్ ఫాలింగ్ షట్టర్ల ఏర్పాటుకు కోటి రూపాయల నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. డిఎల్‌పురం వద్ద వంశధార కాలువపై లోలెవల్ కాజ్‌వే నిర్మాణం కోసం కోటి రూపాయలు మంజూరు చేస్తామన్నారు. నరసన్నపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకుముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వరాల జల్లు కురిపించడంపై సభకు వచ్చిన విశేష ప్రజానీకం తమ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గడపగడపలో సంక్షేమ నిబద్దత : –స్పీకర్ తమ్మినేని



**ఆమదాలవలస, నవంబర్ 23 ప్రభాతవార్త :** వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దార్శనికతతో రూపుదిద్దుకున్న నవరత్నాల సంక్షేమ పథకాలతో గడపగడపలో సంక్షేమ నిబద్ధత స్పష్టంగా తెలుస్తోందని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక 14వ వార్డు ఐజెనాయుడు కాలనీలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ పేదల జీవితాల్లో ఆత్మ గౌరవం పెంపొందింపజేసే దిశగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. మహిళా సాధికారతలో భాగంగా అన్ని సంక్షేమ పథకాలలో అగ్ర తాంబూలం మహిళలకే కేటాయించి ఆడపడుచుల తోబుట్టువు అయ్యారని తెలిపారు. యావత్ భారతావని దృష్టి సారించేలా పాలనలో విప్లవాత్మక నిర్ణయాలతో ముందుకు కొనసాగుతున్నారన్నారు. విద్య, వైద్యం మెరుగుకు తీసుకుంటున్న చర్యలను ప్రజలు గమనించాలని కోరారు. కార్యక్రమంలో కమిషనర్ ఎం.రవిసుధాకర్, ఎఇ కె.అప్పలనాయుడు, నాయకులు బి.వి.రమణమూర్తి, పద్మావతి, కనకరాజు, ఎం.జోగారావు, ఎ.ఉమామహేశ్వరరావు, బి.అజంతాకుమారి, డి.శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.

## యాచకుడికి దహన సంస్కారాలు చేసిన నౌపడ పోలీసులు



**సంతబొమ్మాళి, నవంబర్ 23 ప్రభాతవార్త :** మండలంలో నౌపడ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇటీవల రహదారి ప్రమాదంలో మృత్యువాత పడిన యాచకుడుకి నౌపడ పోలీసులు బుధవారం దహన సంస్కారాలు చేశారు. సుమారుగా 12 సంవత్సరాలుగా నౌపడ పరిసర గ్రామాల్లో బిక్షాటన చేస్తూ జీవనం చేస్తున్న కిషోర్ అనే యువకుడు ఆదివారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెల్సిందే. దీంతో నౌపడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. మృతుడు యాచకుడు కుటుంబ సభ్యుల ఆచూకీ తెలియకపోవడంతో మృతదేహం కోసం ఎవరు రాకపోవడంతో నౌపడ పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం టెక్కలిలో దహన సంస్కారాలు చేశారు.

## ఆటపాటలతో సరైన స్థాయి బోధన



**కోటబొమ్మాళి, నవంబర్ 23 ప్రభాతవార్త :** స్థానిక ఉన్నత పాఠశాలలో బుధవారం నుంచి ప్రారంభమైన 2వ విడత సరైన స్థాయి బోధన కార్యక్రమం పూర్తి కృత్యాధారంగా ఆటపాటలతో గురువారం కొనసాగింది. తెలుగులో పిల్లలకు పదాల భావన, భాషలో నాలుగు భాష నైపుణ్యాలు సులభంగా ఆటపాటలతో బోధించవచ్చో రిసోర్సు పర్సన్లు షన్ముఖరావు, శ్రీనివాసరావులు ఆటలు జోడించి పిల్లలకు ఎలా బోధించి కనీస అభ్యసన సామార్థ్యాలు సాధించాలో తెలియజేశారు. కోటబొమ్మాళిలోని 1, 2, 3 వార్డుల పిల్లలు కుందేలు, వనదేవతల వంటి కథలను పాత్రాభినయంతో బోధించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి గోవిందరావు పాల్గొన్నారు.

ప్రభాత వార్త
రిపోర్టర్లు కావలెను
అభ్యర్థులకు కావలసిన అర్హతలు
–35 ఏళ్ళ లోపు వయస్సు –స్థానికంగా నివాసం ఇంటర్ లేదా–డిగ్రీ
రిపోర్టర్లు కావలెను
రాజాం, పొందూరు, వంగర, సారవకోట, శ్రీకాకుళం (స్టాఫ్ రిపోర్టర్), ఎచ్చెర్ల, లావేరు, పోలాకి, జి.సిగడాం, బామిని, నందిగాం, వజ్రపుకొత్తూరుకు రిపోర్టర్లు కావలెను. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు : 9848306312, 9848997281

# ప్రభుత్వం నిర్ధేశించిన ధరలకు పత్తి కొనుగోలు



**పార్వతీపురం, నవంబర్ 23 ప్రభాతవార్త :** ప్రభుత్వం నిర్ధేశించిన ధరలకు పత్తి కొనుగోలు చేయాలని జాయింట్ కలెక్టర్ ఓ ఆనంద్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కాటన్ ప్రోక్యూర్‌మెంటు సమావేశంలో జె.సి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ధరకు పత్తిని రైతుల నుంచి కొనుగోలు చేయాలని మార్కెటింగ్‌శాఖాధికారులను ఆదేశించారు. సాలూరు మార్కెట్ యార్డ్‌లో పత్తిని కొనుగోలు చేయడానికి కేంద్రం నిర్దేశించిన ధర కన్నా తక్కువకు కొనుగోలు చేయకూడదని, కాటన్ కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు రైతులందరూ స్థానిక సచివాలయంలో సిఎంఆప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖ అధికారులను జె.సి ఆదేశించారు. రైతులు పత్తి సహజమైన రంగు మారకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పత్తి తడవకూడదని, నాణ్యమైన పత్తిని మాత్రమే సిసిఐ ద్వారా కొనుగోలు చేయడ జరుగుతుందన్నారు. పత్తిలో అపరిపక్వమైన కాయలు వేరు చేయాలని, ఎండిన ఆకులు, కాయలు, కొమ్మలు లేకుండా శుభ్రపరచి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు కలిగి ఉన్నప్పుడే రైతులకు మంచి ధర లబిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇక్రాప్ ఉన్న రైతుల వద్దే కేంద్రం పత్తిని కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్రిట్రెడ్, మార్కెటింగ్‌శాఖ, వ్యవసాయ శాఖాధికారులు, జిల్లా ప్రదాన అగ్ని మాపక అధికారి, కేంద్ర పత్తి కొనుగోలు ప్రతినిది పి.ప్రవీణ్ క్యారి, రవాణాశాఖాధికారి, కాటన్ ట్రేడర్స్ ప్రతినిధి ఎస్.కణ్ణన్, పార్వతీపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ శ్రీనివాసరావు, సాలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ, పాలకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో ఆర్ధికాభివృద్ధి : డిపిఎం



**గరుగుబిల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త :** ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పంటలను సాగుచేస్తే ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ షణ్ముఖరాజు తెలిపారు. బుధవారం మండలంలోని లఖనాపురంలో రబీలో బహుళ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిశ్రమ పంటలు వేయడంతో నేల సారవంతం కావడంతో దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. రైతులు బహుళ పంటల సాగుపై దృష్టి సారించాలన్నారు. రబీలో బహుళ పంటలకు సంబంధించి ఆర్‌డిఎస్ కిట్లను రైతులకు అందించారు.అనంతరం జియ్యమ్మవలస మండంలోని ఇటుకలో ప్రకృతి పద్ధతి ఆధారంగా సాగు చేస్తున్న కూరగాయల పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ ఎం.డి రామగోవిందు, మరడాన అప్పలనాయుడు, వి.పోలినాయుడు, ఎస్.బాలామణి, ముదిలి గౌరునాయుడు పాల్గొన్నారు.

# ఘనంగా సత్యసాయి జన్మదిన వేడుకలు



**శృంగవరపుకోట, నవంబర్ 23 ప్రభాతవార్త :** సత్యసాయిబాబా 97వ జన్మదిన వేడుకలు బుధవారం ఎస్.కోట పుణ్యగిరి రోడ్డులోని సాయిగిరి మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, సతీమని సుధా రాజులు సత్యసాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సత్య సాయిబాబా సాక్షాత్తూ భగవంతుని స్వరూపుడని, ప్రతీయేటా ఆయనను స్మరించుకుని భక్తి శ్రద్దలతో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం హర్షణీయమని ఎమ్మెల్సీ రఘురాజు తెలిపారు. అలాగే పట్టణంలో దత్తసాయి మందిరంలో షిరిడీసాయిబాబాను ఎమ్మెల్సీ రఘు రాజు దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, ఎస్.కోట సర్పంచ్ సంతోషికుమారి, సరపంచ్ సుంకర ఈశ్వరరావు, సర్పంచ్ యాళ్ల రమణ, సర్పంచ్ సొలుబోంగు దారప్ప, పలువురు ఎంపిటిసిలు, వైఎస్సార్ సిపి నాయకులు పాల్గొన్నారు.

# రైతుల ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలి



**సాలూరు, నవంబర్ 23 ప్రభాతవార్త :** రైతులు వద్ద ఉన్న ధాన్యం గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలి జీడి, పత్తి, మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని కోరుతూ బుధవారం ఉదయం పట్టణ తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో గోడపత్రికలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం మండల కమిటీ సభ్యులు గంటా స్వామినాయుడు మాట్లాడుతూ రైతులు పండించిన దాన్యాన్ని గిట్టుబాటు ధరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. రైతు భరోసా కేంద్రాలు ద్వారా కొనుగోలు చేయక పోవడం వలన రైతులు ప్రైవేటు దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని నష్ట పోయారని తెలిపారు. అందువలన ఇప్పటికైనా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు రైతులు పండించిన ధాన్యాన్ని రైతుభరోసా కేంద్రాలు ద్వారా గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి మర్రి శ్రీనివాసరావు, రైతులు అప్పలస్వామి, లక్ష్మణ రావు, గిరిజన సంఘం నాయకులు చింత జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు




**బాడంగి, నవంబర్ 23 ప్రభాతవార్త :** జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల బాడంగిలో మూడు నుంచి పదోతరగతి చదువు తున్న 560 మందికి వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం ఆధ్వర్యంలో ఆప్తాల్మిక్ అసిస్టెంట్ తోటలక్ష్మి తనిఖీలు చయగా 25 మందికి కంటి అద్దాలు అవసరమని కొందరికి విటమిన్ లోపాలు ఉన్నాయని గుర్తించి వారికి ఉచిత కళ్ల అద్దాలు మందులు పంపిణీ చేస్తామని ఆపరేషన్ అవసరం గల వారికి ఉచితంగా చేస్తారని తెలిపారు. కంటి సమస్యలకు ప్రదాన కారణం అదే పనిగా టీవి, మొబైల్ వాడటం, ప్రమాదాలు వలన వస్తున్నాయని పిల్లలు విటమిన్ ఏ ఆహార పదార్థాలు తీసుకుని టివి మొబైల్స్‌కి దూరంగా ఉంటే ఎటువంటి కంటి సమస్యలు రావని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం ఎస్.త్రినాథరావు, ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు, ఎన్ఎస్ఎం రమేష్ పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్‌ను ఢీకొట్టిన లారీ.. వ్యక్తి మృతి




**రామభద్రపురం, నవంబర్ 23 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో జాతీయ రహదారిపై చొక్కాపు వాని చెరువు వద్ద లారీ ఢీకొనగా మోటారు సైకిల్‌పై వెళుతున్న వ్యక్తిని హఠాత్తుగా లారీ ఢీ కొనగా వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు అందించిన వివరాలు ప్రకారం మృతి చెందిన వ్యక్తి విశాఖపట్నం చెందిన వాసుదేవ్ (38) గుర్తించారు. మోటారు బైకుపై బొబ్బిలి నుంచి వస్తుండగా అదేమార్గంలో వెనుక నుంచి లారీ ఢీ కొట్టగా మృతి చెందినట్లు తెలిపారు. రామభద్రపురం పోలీసువారు హుహుటీన ఘటనా స్థలానికి చేరిన కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం బాడంగి ప్రభుత్వాసుపత్రికి తరలించారు కేసు నమోదు చేసి సి.ఐ అప్పారావు తెలిపారు.

# వసతి గృహాల సమస్యలు పరిష్కరించండి : కిమిడి



**గరివిడి, నవంబర్ 23 ప్రభాతవార్త :** వసతి గృహాల్లో సౌకర్యాలు మెరుగు పరచాలని జిల్లా తెలుగుదేశం పార్టీ అద్యక్షులు కిమిడి నాగార్జున ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. విద్యార్థులకు వసతి గృహాల్లో మరుగుదొడ్ల సైతం సక్రమంగా లేకపోవడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చీపురుపల్లిలో గల బిసీ బాలుర వసతి గృహాన్ని ఆయన పరిశీలించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చీపురుపల్లిలో గల బి.సీ బాలుర వసతి గృహాన్ని ఆయన పరిశీలించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గృహాల్లో కనీస సౌకర్యాలు కల్పించక పోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మోనూ సక్రమంగా అమలు లేదు, మరుగు దొడ్లు లేవు, విద్యార్థులకు కాస్మోటిక్స్ చార్జీలు అందివ్వక పోవడం విచారకరమని ఆయన మండిపడ్డారు. జిల్లా ఉన్నతాధికారులు వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. నెలరోజుల్లో వసతిగృహాల్లో నెలకొన్న సమస్యను పరిష్కరించకపోతే విద్యార్థులతో ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. తెలుగు దేశంపార్టీ విద్యార్థి విభాగం (టిఎన్ఎఫ్) రాష్ట్ర అద్యక్షులు ప్రవీన్‌గోపాల్, ప్రదాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, తారక రామునాయుడు, కోరాడ రామకృష్ణ, కుమిలి ప్రసాద్ తదితరులు నాగర్జున వెంట ఉన్నారు.

# ఘనంగా సత్యసాయి జన్మదిన వేడుకలు

## – వెల్లివిరిసిన ఆధ్యాత్మికశోభ




**గజపతినగరం, నవంబర్ 23 ప్రభాతవార్త :** భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 97వ జన్మదిన వేడుకలు బుధవారం గజపతి నగరంలో ఘనంగా జరిగాయి. స్థానిక సత్యసేవా సమితి ఆధ్వర్యంలో ప్రతియేటాలాగే ఈ ఏడాది కూడా బాబా జన్మదిన వేడుకలు వైభవంగా చేపట్టారు. ఉదయం ఐదు గంటలకు ఓంకారం, సుప్రబాతం, నగర సంకీర్తన కార్యక్రమాలతో ప్రారంభమైన వేడుకలతో గజపతినగరం పురిటిపెంట, జంట పంచాయతీలలో ఆద్యాత్మికశోభ వెల్లివిరిసింది. రాష్ట్రసేవా కోఆర్డినేటర్ మెట్టా సత్యనారాయణ మందిరం వద్ద పతాకావిష్కరణ చేపట్టిన అనంతరం బాబా జన్మదిన వేడుకను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కేక్‌ను ఎంపిపి బెల్లాన జ్ఞానదీపిక చేతుల మీదుగా కట్ చేయించారు. ఆ తరువాత బాలవికాస్ పిల్లలు, భక్తులచే స్వర్ణ, రజిత కుంకుమ, చందన విభూతి పుష్పాలతో స్వామికి అష్టోత్తర పూజ చేపట్టారు. 10 గంటలకు స్వామి చిత్రపటంతో ఊరేగింపుగా మహానగర సంకీర్తన నిర్వహించారు. మధ్యాహ్నం మహా నారాయణ సేవ చేపట్టి సుమారు నాలుగు వేల మందికి అన్న ప్రసాదం వితరణ చేశారు. సాయంత్రం పలు ఆద్మాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎంపిపి బెల్లాన జ్ఞాన దీపిక మాట్లాడుతూ ప్రతిఒక్కరూ బాబా నడిపిన బాటలో నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఉమ్మిడాల వెంకటేష్, మనోహర్, శ్రీను, మానాపురం సత్యఆరావు, సత్యనారాయణ, టి.పవన్, గిరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



**కురుపాం, నవంబర్ 23 ప్రభాతవార్త :** విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని పార్వతీపురం ఐటిడిఎ పి.ఒ సి.విష్ణుచరణ్ కోరారు. బుధవారం స్థానిక శివ్వన్నపేటలో ఉన్న గిరిజన సంక్షేమ గురుకుల బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలను ఐటిడిఎ పి.ఒ సి.విష్ణుచరణ్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పదోతరగతి, ఇంటర్ తరగతుల గదిలో వెళ్ళి విద్యార్థులు నేర్చుకున్న పాఠాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే సంబంధిత సబ్జెక్టుపై స్వయంగా బోర్డు మీద రాసి వివరించారు. ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. అలాగే పాఠశాలల సమస్యలపై ఆరా తీశారు. అనంతరం ఏకలవ్య పాఠశాల నిర్మాణం పరిశీలించారు. అలాగే కురుపాం 1 సచివాలయం పరిశీలించారు. ప్రభుత్వ పథకాలు, పెన్షన్‌లు సక్రమంగా అందుతున్నవి లేనివి సచివాలయ సిబ్బందికి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎ.సత్యవతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై శిక్షణ



**బొబ్బిలి నవంబర్23 ప్రభాతవార్త :** బొబ్బిలి నియోజవర్గ స్థాయి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై శిక్షణా తరగతులు ఎడి మజ్జి శ్యామసుందర్ అధ్యర్యంలో నిర్వహించారు. బుధవారం స్థానిక కళాశాల భారతి ఆడిటోరియంలో ఎంపిడిఓ అల్లు భాస్కరరావు, తాహశీల్దార్ రాజారావు తదిరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎడి మాట్లాడుతూ రైతులు అమ్మవలసిన ధాన్యం ముందుగా రైతు భరోసా కేంద్రాలలో నమోదు చేసుకోవాలని, రైతులు అందుకు సంబంధించిన సెద్యూల్ తీసుకొవాలన్నారు. రైతు సొంత గోనె సంచులు, రవాణా ఖర్చులకు ప్రభుత్వం తమ అంకౌంటులో జమ చేస్తోందన్నారు. వ్యవసాయాధికారుకు ధాన్యం కొనుగోల్లు కేంద్రాలలో ఉన్నవాలంటీర్లుకు వారి విధులను తెలియజేస్తున్న శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. టెక్నికల్ అసిస్టెంట్లు, డేటా యంట్రీ ఆపరేటర్‌కు శిక్షణ ఇవ్వబడిందన్నారు. మిల్లు వద్ద కష్టోడియన్ ఆఫీసర్లు ఉంటారని, ఎవరూ దళారులను నమ్మవద్దన్నారు.

# గొల్లపేటలో గడపగడపకు మన ప్రభుత్వం



**కొత్తవలస, నవంబర్ 23 ప్రభాతవార్త :** 123వ రోజు కొత్తవలస మండలం కంటాకాపల్లి గ్రామ సచివాలయం పరిధిలో గొల్లపేటలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ప్రభుత్వం నుంచి పథకాలు అందుకుంటున్న లబ్ధిదారుల వివరాలు, ఇంకా అందాల్సిన వారి వివరాలను సంబంధిత అధికారులు నుంచి అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక పరమైన సమస్యలతో పథకాలు అందని వారిని గుర్తించి తక్షణమే పరిష్కరించి పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొప్పెల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కలనాయుడు బాబు, ఎంపిపి నీలంశెట్టి గోపమ్మ, మండల పార్టీ అద్యక్షులు ఒబ్బిన నాయుడు, ఎఎంసి వైస్ చైర్మన్ బొంతల వెంకటరావు, స్టేట్ డైరెక్టర్స్ లెంక రామన్నపాత్రుడు, పిఎస్ఎన్ పాత్రుడు, స్థానిక సర్పంచ్ పీల కృష్ణ, చినరావుపల్లి సర్పంచ్ భూసాల దేముడు, ఎంపిటిసి పరదేశినాయుడు, కళ్లెంపూడి వెంకటరావు, మిడతాన వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా యూత్ పెస్టివల్ గోడపత్రిక ఆవిష్కరణ



**పార్వతీపురం రూరల్, నవంబర్ 23 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సౌజన్యంతో జిల్లా యువజన సర్వీసులశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 24న స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జరగబోయే పార్వతీపురం మన్యం జిల్లా యూత్ పెస్టివల్ 2022 గోడ ప్రతిని బుధవారం పార్వతీపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ యవతనోత్సవల్లో వివిధ రంగాలకు చెందిన కళాకారులు పాల్గొని తమ ప్రతిభను వ్యక్తపరిచే అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

శ్రీకాకుళం విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years
గురువారం, 24 నవంబర్ 2022

# ప్లాస్టిక్ విక్రయ దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు!

## – 'వార్త'కు స్పందన



**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 23 ప్రభాతవార్త :** నగరంలోని ప్లాస్టిక్ అమ్మకాలను నిర్వహించే షాపులపై నగరపాలక సంస్థ అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 17వ తేదీన ప్లాస్టిక్ నియంత్రణపై 'గుట్టు' లెన్నో అనే వార్తపై నగరపాలక సంస్థ అధికారులు తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు నగరపాలక సంస్థకు సంబంధించిన ఎనిమిది ప్రత్యేక బృందాలు నగరంలో నడుం బిగించారు. దీనిలో భాగంగా ప్లాస్టిక్ వస్తువులను విక్రయించే దుకాణాలపై ప్రత్యేక దృష్టిసారించారు. బుధవారం నిర్వహించిన దాడుల్లో ప్లాస్టిక్ విక్రయదారులపై భారీ జరిమానాలు విధించడమే కాకుండా ప్లాస్టిక్ సామాగ్రిని కూడా స్వాధీనం చేసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నగర పాలక సంస్థ కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు నగరంలో ప్లాస్టిక్ నియంత్రించేందుకు ఎనిమిది బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు ఆధ్వర్యంలో నగరంలో ఎప్పటికప్పుడు ప్లాస్టిక్ విక్రయించే షాపులపై మూకమ్మడిగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, ప్లాస్టిక్ సామాగ్రిని స్వాధీనం చేసుకోవడంతో పాటు జరిమానాలు విధించాలని నిర్ణయించారు. ఇప్పటికే హోల్‌సేల్ ప్లాస్టిక్ విక్రయదుకాణాలపై దాడులు నిర్వహించిన అధికారులు పెద్దఎత్తున ప్లాస్టిక్ సామాగ్రిని స్వాధీనం చేసుకున్న సంగతి పాఠకులకు విధితమే. చిల్లరవ్యాపారులు ప్లాస్టిక్ క్యారీబ్యాగ్‌లను వినియోగించినట్లయితే 500 రూపాయల వరకు, హోల్‌సేల్ ప్లాస్టిక్ దుకాణదారులకు 25 వేల రూపాయల వరకు అపరాధరుసుం విధిస్తున్నారు. ఈ ప్లాస్టిక్ తనిఖీల్లో నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.వి.ఎస్. సత్యనారాయణ, సి.హెచ్.వెంకటరమణ, హెల్త్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు కె.కిరణ్, బి.వినోద్‌కమార్, వి.సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీబీ సేవలు వినియోగించుకోవాలి

## – అప్కాబ్ డిజిఎం జి.ఎస్.ఎన్.రాజు





**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 23 ప్రభాతవార్త :** జిల్లా సహకారబ్యాంకు (డీసీసీ) సేవలను వినియోగించుకోవాలని అప్కాబ్ డిజిఎం, డీసీసీబీ ఒఎస్డీ జి.ఎస్.ఎన్.రాజు కోరారు. బుధవారం సాయంత్రం డీసీసీబీ విజయనగరం బ్రాంచ్‌లో జాతీయ సమగ్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడంలో డీసీసీబీ బ్రాంచ్‌లు ముందుంజలో ఉన్నా యన్నారు. ఖాతాదారులకు మరిన్ని సేవలు అందించే బ్యాంకు బ్రాంచ్‌లను ఆధునీకరణ చేశామన్నారు. వ్యవసాయ రుణాలతో పాటు బంగారు ఆభరణాలపై రుణాలు, ఇతర రుణాలను విరివిగా అందిస్తున్నామన్నారు. సహకార నిధి కింద డిపాజిట్ చేసిన వారికి 8శాతం అధిక వడ్డీ ఇస్తున్నామన్నారు. డీసీసీబీ డిజిఎం విజయలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలోని సహకార బ్యాంకులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా గ్రామీణ రైతాంగానికి రుణాలు అందిస్తున్నామన్నారు. సహకార బ్యాంకులు, సహకార సంఘాలు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డీసీసీబీ వి.టి ఆగ్రహం బ్రాంచి మేనేజర్ సతీష్‌రాజు మాట్లాడుతూ రోజురోజుకి వినియోగదారుల ఆదరణ పెరుగుతుం దన్నారు. డీసీసీబీ అక్షరాస్యత కౌన్సిలర్ పి.ప్రభాకరరావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికీ ఆర్థిక క్రమశిక్షణ అవసరమన్నారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కార్పొరేటర్ బాలి పద్మావతి, బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ ఎస్.మౌనిక, జొన్నవలస, గొట్లాం, జొన్నాడ, గాజులరేగ పిఎసిఎస్ అధ్యక్షులు కెల్ల త్రినాథరావు, మహంతి రమణ, పిన్నింటి సత్యారావు, జమ్ము మధుసూధనరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌బీకేలలో జీవ నియంత్రణ రకాల తయారీ



**పాచిపెంట, నవంబర్ 23 ప్రభాతవార్త :** మండలంలో రైతుభరోసా కేంద్రాల్లో జీవ నియంత్రత పురుగుల మందు రకరకాలుగా తయారు చేసినట్లు వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు తెలిపారు. మండలంలో బుధవారం తాడూరు గ్రామాన్ని సందర్శించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న పంట సాగు చేస్తున్న పంటల్లో కత్తెరపురుగు ఆశించి పంటను విపరీతంగా నష్టపరుస్తుందని రైతులు కనీసం మూడు నాలుగుసార్లు పురుగు మందులు పిచికారి చేయాల్సి వస్తుందని మార్కెట్లో దొరికే కత్తెరపురుగు నివారణ మందులు చాలా ఖరీదు కావడంతో రైతులకు బారంగా ఉందని ఆలోచనతో రూపాయలు తయారు చేసినట్లు తెలిపారు. పోటాష్ ఎరువుకు ప్రత్యామ్నాయంగా జిల్లేడు కషాయం, పొగాకు పంటకు ఎర్ర పోటాష్‌గా పిలువబడే న్యూరైట్ ఆఫ్ పోటాష్ వాడితే దానిలో ఉండే క్లోరిస్ పొగాకు ఆకు నాణ్యతను దెబ్బతీస్తుందని కాబట్టి పోటాష్ ఎరువులు రైతులు పూర్తిగా వినియోగించడం విస్మరించాలని ఆయన అన్నారు. నాణ్యమైన పొగాకు పంటకు పోటాష్ ఎరువు కూడా అవసరమని కాబట్టి దీనికి ప్రత్యామ్నాయంగా ఎలాంటి ఖర్చు లేని జిల్లేడు కషాయం పిచికారి ద్వారా నాణ్యమైన పొగాకును పొందవచ్చని వ్యవసాయ అధికారి తెలిపారు. అనంతరం జిల్లేడు కషాయం తయారీని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీసీఎన్ఎఫ్ ప్రతినిధులు యశోద తిరుపతినాయుడు ఐసిఆర్‌పిలు బిఎఎ దినేష్ పాల్గొన్నారు.

# విజయనగరంలో రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలు



**విజయనగరం (ప్రభాత వార్త) :** రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలు ఈనెల 25న విజయనగరం రాజీవ్ క్రీడా ప్రాంగణంలో ప్రారంభించనున్నామని రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డోల మన్మథకుమార్ తెలిపారు. ఈమేరకు రాజీవ్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దీనికి సంబంధించి షెడ్యూల్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలను మహిళా, పురుష విభాగాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలలో 150 మంది పురుషులు, 40 మంది మహిళలు పాల్గొననున్నారని తెలిపారు. కోవిడ్ అనంతరం రెండు సంవత్సరాల విరామం తరువాత జిల్లా కేంద్రంగా రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించడం అభినందనీయమని నేషనల్ బాక్సింగ్ కోచ్ వెంకటేశ్వరరావు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చెయ్యడం జరుగుతుందన్నారు. ఈ పోటీలను యువ బాక్సర్లు సద్వినియోగపరచుకోవాలన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ సభ్యులు, కోచ్‌లు పాల్గొన్నారు.

